పీహెచ్‌సీని సందర్శించిన డీఎంహెచ్‌వో

వరంగల్: నియామక పత్రాలను అందజేస్తున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

ధర్మసాగర్, నవంబర్ 5 : ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ముప్పారం గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను డీఎంహెచ్‌వో అప్పయ్య మంగళవారం సందర్శించి పరిసరాలను పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను వైద్యాధికారి గోపీనాథ్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం కలిగేలా పని చేయాలని సూచించారు. వైద్యులు జగదీశ్వర్ ప్రసాద్, మహేందర్‌రావు, అలేఖ్య, భారతి, కవిత, శ్వేత, రుచిత, గీత, టీఎస్ఎంఎస్ఐడీసీ ఏఈ రాధాకృష్ణన్, డీఈఎంవో అశోక్ రెడ్డి, సీహెచ్‌వో నెహ్రూనాయక్, సూపర్‌వైజర్లు రామ్‌మోహన్‌రావు, సులోచన, ప్రసన్న కుమార్ ఉన్నారు.

'ఎన్‌హెచ్ఎం' అభ్యర్థులకు నియామక పత్రాల అందజేత

వరంగల్ : నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు మంగళవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో డీఎంహెచ్‌వో అప్పయ్య నియామక పత్రాలను అందజేశారు. ఎంఎల్‌హెచ్‌పీ 4, స్టాఫ్ నర్సులు 15, టీబీ వైద్యాధికారి 1, ల్యాబ్ టెక్నీషియన్లు 5, పీపీఎం కోఆర్డినేటర్ 1, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ 1, ఫార్మాసిస్ట్ 1 పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్తగా ఉద్యోగంలో చేరుతున్న అభ్యర్థులు అంకితభావంతో పని చేయాలన్నారు. సోషల్ వెల్ఫేర్ డీడీ శ్రీలత, దవాఖానల సమన్వయ అధికారి గౌతమ్ చౌహాన్, ఏవో రాజేశ్‌కుమార్, సూపరింటెండెంట్ వేణు, సీనియర్ అసిస్టెంట్లు ఫాతిమా, మల్లారెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

కుటుంబ సర్వేకు సిద్ధం

- నేటి నుంచి ప్రారంభించేందుకు అధికారుల ఏర్పాట్లు
- జిల్లాలో సుమారు 3 లక్షల ఇళ్లు.. 1916 మంది ఎన్యుమరేటర్లు
- రెండు దశల్లో సర్వే.. ప్రతి ఇంటికీ స్టిక్కరింగ్

హనుమకొండ, నవంబర్ 5 : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అంతా సిద్ధం చేసింది. సంబంధిత శాఖల అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలో సుమారు 3లక్షల ఇళ్లల్లో సర్వే చేయనున్నారు. ప్రస్తుత జనాభా ప్రాతిపదికన ఈ ఇళ్లను 1916 ఎన్యుమరేటర్ బ్లాకులుగా(ఈబి)విభజించి సర్వే చేయనున్నారు. ఇందుకు విద్యాశాఖ నుంచి ప్రైమరీ, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ సెక్రటరీలు, ఐకేపీ, సెర్ప్, ఆర్‌పీ, వీవోఏలు కలిపి మొత్తం 1961 మంది ఎన్యుమరేటర్లు, 218 మంది సూపర్‌వైజర్లను నియమించారు. వీరు బుధవారం నుంచి ఇంటింటా సర్వే చేయనున్నారు. మొత్తంగా రెండు దశల్లో సర్వే చేయనున్నారు. రెండో దశ నుంచి 15 రోజుల్లో సర్వే పూర్తి చేయాల్సి ఉంటుంది. సేకరించిన వివరాలను ఏరోజుకు ఆరోజు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తారని అధికారులు తెలిపారు. మొదటి దశ సర్వే 6 నుంచి 8వ తేదీ వరకు ఇంటింటా సర్వే చేసి యజమాని పేరుతో పాటు మొత్తం కుటుంబ జాబితాను రూపొందిస్తారు. రెండో దశ 9వ తేదీ నుంచి 15 రోజుల పాటు నిర్వహిస్తారు. రెండో సారి సర్వేలో సుమారు 75 అంశాలకు సంబంధించి కుటుంబ వివరాలు సేకరించే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇందుకు సంబంధించిన ప్రొఫార్మా 9వ తేదీలోగా సిద్ధం కానుందని ముఖ్య ప్రణాళికా అధికారి తెలిపారు.

హనసన్‌పర్తిలో ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్(ఫైల్)

పదేళ్ల తర్వాత మళ్లీ ఇంటింటికీ..

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం 2014లో సమగ్ర కుటుంబ సర్వే అనంతరం మళ్లీ పదేండ్ల తర్వాత సర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జిల్లాలోని 3లక్షల ఇళ్లను 1916 ఎన్యుమరేటర్ బ్లాకులుగా విభజించారు. ఒక్కో ఎన్యుమరేటర్ ఒక్కోబ్లాక్ సర్వే చేయనున్నారు. ఒకవేళ ఆ బ్లాక్‌లో 175 కంటే ఎక్కువ ఇళ్లు ఉంటే మరో ఎన్యుమరేటర్‌ను కేటాయిస్తారు. రోజుకు పది చొప్పున కేటాయించిన బ్లాక్‌లోని మొత్తం ఇళ్లను 15 రోజుల్లో సర్వే పూర్తి చేస్తారు. సర్వే చేసిన ప్రతి ఇంటికీ స్టిక్కర్ అంటిస్తారని అధికారులు తెలిపారు.

నేటి నుంచి సర్వే..

నేటి నుంచి ప్రారంభంకానున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజలందరూ పాల్గొని సరైన సమాచారం అందజేయాలి. సర్వేపై ఇప్పటికే విస్తృత ప్రచారం చేశాం. ప్రజా ప్రతినిధులు సైతం ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి. రెండు దశల్లో ఈ సర్వే జరుగుతుంది. మొదటిది 6 నుంచి 8వ తేదీ వరకు, రెండో దశ 9వ తేదీ నుంచి 15 రోజులు కొనసాగుతుంది. ఎన్యుమరేటర్లకు ఇప్పటికే సర్వేపై శిక్షణ ఇచ్చాం.

– కలెక్టర్ ప్రావీణ్య

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ధర్మసాగర్, నవంబర్ 5: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రాయిళ్ల రాజయ్య(75) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. అతడి మృతదేహంపై మాజీ ఎమ్మెల్యే రాజయ్య పూల మాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. కర్ర సోమిరెడ్డి, లాల్, ప్రతాప్, బాలు, రమణాకర్, విప్లవ్ ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

శాయంపేట, నవంబర్ 5 : మండలంలోని పలు గ్రామాల్లో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మంగళవారం పరామర్శించారు. శాయంపేటలో అల్లం సరోజన మృతి చెందగా ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కొప్పుల గ్రామంలో కొమురయ్య మృతి చెందగా, అతడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మేకల శ్రీనివాస్, మోహన్ ఉన్నారు.

హెడ్‌కానిస్టేబుళ్లపై బదిలీ వేటు

నెక్కొండ, నవంబర్ 5: నెక్కొండ పోలీస్‌స్టేషన్‌లో లంచంలో వాటా కోసం కొట్టుకున్న ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లపై బదిలీ వేటు పడింది. ఎస్సై సెలవుపై వెళ్లిన తరుణంలో ఫిర్యాదుదారుల నుంచి లంచం తీసుకోవడం, అందులో వాటాకోసం ఇద్దరు హెడ్‌కానిస్టేబుళ్లు కొట్టుకున్న వైనం సోమవారం సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ నేపథ్యంలో సీఐ చంద్రమోహన్ ఉన్నతాధికారులకు నివేదించడంతో హెడ్‌కానిస్టేబుళ్లు మోహన్, సోమ్లానాయక్‌ను ధర్మసాగర్, ఎల్కతుర్తికి బదిలీ చేశారు.

ప్రజా గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

భీమదేవరపల్లి, నవంబర్ 5 : ముల్కనూరు ప్రజాగ్రంథాలయానికి మంగళవారం విద్యుత్ శాఖ రిటైర్డ్ ఉద్యోగులు మోహన్‌రావు, సుబ్రహ్మణ్యం రూ.25వేల విలువైన పుస్తకాలు, రీడింగ్ కుర్చీలు, పెన్నులు అందజేశారు. ముల్కనూరు ప్రజా గ్రంథాలయం యువతకు భాండాగారమన్నారు. విద్యుత్ ఉద్యోగులు సాంబారెడ్డి, వంశీ, లక్ష్మణ్‌నాయక్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ వంగ రవీందర్, నాయకులు గొల్లపల్లి లక్ష్మయ్య, ఎదులాపురం తిరుపతి, మాడుగుల కొమురయ్య పాల్గొన్నారు.

8న ఎమ్మార్పీఎస్ సన్నాహక సమావేశం

ధర్మసాగర్, నవంబర్ 5 : ఈ నెల 8న ధర్మసాగర్‌లో ఎమ్మార్పీఎస్ సన్నాహక సమావేశం నిర్వహిస్తామని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ జిల్లా కో ఆర్డినేటర్ మంద రాజు తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం ముఖ్య నాయకుల సమావేశం బొడ్డు శాంతి సాగర్ అధ్యక్షతన నిర్వహించారు. ధర్మసాగర్, వేలేరు, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, హసన్‌పర్తి, హనుమకొండ, కాజీపేట మండలాలకు చెందిన నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఎంఎస్‌పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్, నాయకులు కల్యాణ్, రాజు, బాబు, సాంబయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

పేకాట ఆడుతున్న వ్యక్తుల అరెస్టు

భీమదేవరపల్లి, నవంబర్ 5 : పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను మంగళవారం అరెస్టు చేసినట్లు ముల్కనూరు ఎస్సై నంద్రు సాయిబాబు తెలిపారు. విలేజ్ పెట్రోలింగ్ లో భాగంగా హవేల్దార్‌పల్లి గ్రామ శివారులో నలుగురు వ్యక్తులు అతి కన్నయ్య, ఎల్లి మోహన్, నేదునూరి కర్నాకర్, వడ్డేపల్లి శ్రీనివాస్ పేకాడుతూ పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి 3 మొబైల్ ఫోన్లు, పేక ముక్కలు, రూ.9400 నగదును స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు వెల్లడించారు.

చైన్ స్నాచర్ అరెస్టు

నయీంనగర్, నవంబర్ 5: చైన్ చోరీ చేసిన గోపాపురానికి చెందిన కుతాడి సరితను పట్టుకుని ఆమె నుంచి రూ.60వేలు విలువైన బంగారు గొలుసును రికవరీ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. గోపాలపురం గణేశ్‌నగర్‌కు చెందిన సోమ లావణ్య తన కూతురు బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని కేయూసీ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దర్యాప్తు చేపట్టి 24గంటలు గడవకముందే దొంగను పట్టుకున్నట్లు సీఐ రవికుమార్ తెలిపారు.

మంచి అకాడమిక్ వాతావరణం సృష్టిద్దాం

కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 5: మంచి అకాడమిక్ వాతావరణం సృష్టిద్దాం అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ కమిటీ హాల్‌లో హిస్టరీ, టూరిజం మేనేజ్‌మెంట్ విభాగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'కాకతీయ జర్నల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్' పుస్తకాన్ని వారు విడుదల చేశారు. యుజీసీ కేర్ లిస్టెడ్ జర్నల్‌లో ఉండడం వల్ల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులకు చాలా ఉపయుక్తంగా ఉంటుందన్నారు. మరిన్ని అకాడమిక్ యాక్టివిటీస్ జరగాలని అభినందించారు. రిజిస్ట్రార్ మల్లారెడ్డితో పాటు సోషల్ సైన్స్ విభాగాల డీన్ మనోహర్, విభాగాధిపతి చిలువేరు రాజ్‌కుమార్, విశ్రాంత ప్రొఫెసర్లు విజయబాబు, బ్రహ్మయ్య, కేవీఎస్ నరేందర్, సుమంత్, నాగేశ్వర్‌రావు, కుమారస్వామి, శ్రీధర్ పాల్గొన్నారు.

పుస్తకాన్ని విడుదల చేస్తున్న వీసీ ప్రతాప్‌రెడ్డి

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

దామెర, నవంబర్5: మండలంలోని పులుకుర్తిలో మంగళవారం రాత్రి జా గృతి కళాబృందం ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన పరకాల రూరల్ సీఐ రంజిత్‌రావు మాట్లాడుతూ.. యువత గుట్కా, గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. బ్యాంకుల వివరాలను ఇతరులకు తెలుపొద్దని, ఎలాంటి ఆపద ఉన్నా పోలీసుశాఖ టోల్‌ఫ్రీ నంబర్ 100కు డయల్ చేయాలన్నారు. ఎస్సై కొంక అశోక్, ఏఎస్సై రమేశ్, కళాబృందం ఇన్‌చార్జి నాగమణి, సభ్యులు విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నం, శ్రీనివాస్, నారాయణ, విక్రమ్‌రాజ్, చిరంజీవి పాల్గొన్నారు.

పట్టు సాగులో మెళకువలు పాటించాలి

ఎల్కతుర్తి, అక్టోబర్ 5 : పట్టు సాగులో రైతులు మెళకువలు పాటించాలని పట్టు పరిశ్రమ జిల్లా సంయుక్త సంచాలకులు అనసూయ చెప్పారు. మంగళవారం స్థానిక పట్టు పరిశ్రమ కేంద్రంలో పట్టు పురుగులు, మల్బరీ తోటల పెంపకంలో వచ్చే చీడపీడలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీహెచ్ఎస్‌వో వెంకటేశ్వర్లు, శాస్త్రవేత్తలు వినోద్ కుమార్ యాదవ్, రాఘవేంద్ర, పట్టు పరిశ్రమ అధికారి సారంగపాణి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

ఎస్టీవో కార్యాలయం ఎదుట పెన్షనర్ల ధర్నా

భీమదేవరపల్లి, నవంబర్ 5 : భీమదేవరపల్లి ఎస్టీవో కార్యాలయం ఎదుట తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణగిరి వీరన్న మాట్లాడుతూ.. పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం పెడచెవిన పెడుతున్నదని మండిపడ్డారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పరికిపండ్ల వేణు, సదానందం, టీవీఎస్ రెడ్డి, రామచంద్రం, దేవరాజం, శ్యాం సుందర్‌రెడ్డి, రాజేంద్రం, వెంకట్రామ్ పాల్గొన్నారు.

సర్వేలో 'ఆరె' అని రాయించండి

హనుమకొండ, నవంబర్ 5 : సమగ్ర కుటుంబ సర్వేలో ఆరె కులస్తులందరూ జన గణన, కులగణనలో ఉండే 'ఆరె' అని రాయించాలని ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం హనుమకొండలోని ఆయన నివాసంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఆరె సంక్షేమ సంఘం జిల్లాల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎం చందర్‌రావు, రాష్ట్ర నాయకులు ఎస్ శంకర్‌రావు, వీ సాంబారావు, ఎల్ లక్ష్మణరావు, జగన్మోహన్ రావు, జీ రంగారావు, డీ సుధాకర్, వరంగల్, భూపాలపల్లి, జిల్లాల అధ్యక్షులు శివాజీ, వీరేశం, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్‌రావు పాల్గొన్నారు.

ప్రతి గృహానికీ స్టిక్కరింగ్

దామెర, నవంబర్ 5 : మండలంలోని ప్రతి గృహానికి బుధవారం నుంచి స్టిక్కరింగ్ చేయనున్నట్లు ఇంటింటి సర్వే ప్రోగ్రాం మండల నోడల్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని 14 గ్రామాల్లో ఇంటింటి సర్వే కోసం ఇప్పటికే 68 మంది ఎన్యుమరేటర్లను నియమించామని, వీరందరు వారికి కేటాయించిన గ్రామాల్లో ప్రతి ఇంటికి స్టిక్కరింగ్ చేస్తారన్నారు. ఈ అధికారులకు ప్రతి ఇంటి కుటుంబ యజమాని సహకరించి వివరాలను తెలియజేయాలన్నారు. సర్వే పరిశీలనకు ఏడుగురు మండల స్థాయి అధికారులను సూపర్‌వైజింగ్ అధికారులుగా నియమించామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, **ROOPUREDDY JAYAPAL,** S/o **ROOPUREDDY MALLA REDDY** (Old Name), R/o H.No: 11-23-2342/4/1, Kalyani Nagar, Deshaipet Road, Warangal. I changed my name as **RUPIREDDY JAYAPAL,** S/o, **RUPIREDDY MALLAREDDY** (New name).
NTW-447

CHANGE OF NAME

★I , **BUSHRA** (New Name), Previously called **BUSHRA MEER YAKUB** (Old Name) R/o H.No. 11-23-1359/A, L.B. Nagar, Warangal Mandal, Warangal District-506002. TG, India Solemnly declare.
NTW-17347

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ప్రభుత్వ నిబంధనల మేరకే ధాన్యం కొనుగోళ్లు

- జిల్లాలో 15 రోజుల్లో 156 మెట్రిక్ టన్నుల వడ్ల సేకరణ
- అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి

కమలాపూర్ కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి

కమలాపూర్, నవంబర్ 5 : ప్రభుత్వ నిబంధనల మేరకే ధాన్యం కొనుగోళ్లు చేస్తామని అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గూడూరు, కమలాపూర్, ఉప్పల్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. జిల్లాలో 154 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం సన్నాలకు రూ.2,320 మద్దతు ధరతో పాటు అదనంగా రూ.500 బోనస్ చెల్లిస్తుందన్నారు. 33 రకాల సన్నాలను ప్రభుత్వం గుర్తించిందన్నారు. 17శాతం తేమ ఉండేలా చెత్తాచెదారం లేకుండా ధాన్యం తీసుకురావాలని కోరారు. రైతులు ధాన్యం విక్రయించిన వారం రోజుల్లోనే డబ్బులు చెల్లిస్తామన్నారు. జిల్లాలో 15 రోజుల్లో 156 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు వెల్లడించారు. ఆయన వెంట డీఆర్డీవో నాగపద్మజ, సివిల్ సప్లయ్ అధికారులు మహేందర్, కొమురయ్య, తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఏవో లక్ష్మారెడ్డి, ఏఈవో రహీం ఉన్నారు.

అట్రాసిటీ కేసుల్లో న్యాయం జరిగేలా కృషి

హనుమకొండ: జిల్లా పరిధిలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో చట్టప్రకారం న్యాయం జరిగేలా కృషి చేస్తామని అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మానిటరింగ్ సభ్యులకు గుర్తింపు కార్డులను అందజేస్తామని తెలిపారు. మహనీయుల జయంతి కార్యక్రమాలను కలెక్టరేట్‌లో నిర్వహిస్తామన్నారు. కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలు, సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, చుంచు రాజేందర్, హరి జవహర్‌లాల్ నాయక్, రడపాక పరంజ్యోతి, సింగారపు రవిప్రసాద్, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి పల్లెపాడు దామోదర్, ఒయాసిస్ సంస్థ ప్రతినిధి ప్రకాశ్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేశ్, నారాయణ, ఏసీపీలు కిశోర్ కుమార్, తిరుమల్, దేవేందర్‌రెడ్డి, ఎస్సీ సంక్షేమశాఖ అధికారి శ్రీలత, తహసీల్దార్లు జ్యోతివరలక్ష్మి దేవి, భావ్‌సింగ్, చల్లా ప్రసాద్, సదానందం, జగన్‌మోహన్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

ఉమ్మడి వరంగల్ సర్కిల్‌కు సీఎండీ ట్రోఫీ

వరంగల్ సర్కిల్ సభ్యులకు సీఎండీ (చైర్మన్ ట్రోఫీ) ట్రోఫీ అందజేస్తున్న టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి

హనుమకొండ, నవంబర్ 5: ప్రతి సంవత్సరం స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించే ఇంటర్ సర్కిల్ టోర్నమెంట్స్‌లో 2023-24 సంవత్సరానికి ఉమ్మడి వరంగల్ సర్కిల్ అగ్రస్థానంలో నిలిచి సీఎండీ (చైర్మన్ ట్రోఫీ) ట్రోఫీని కైవసం చేసుకొంది. తెలంగాణలోని ట్రాన్స్‌కో అండ్ డిస్కమ్స్‌లోని అన్ని సర్కిళ్ల పరిధిలో హాకీ, బ్యాడ్మింటన్, షటిల్, టేబుల్ టెన్నిస్, క్రికెట్, వాలీబాల్, ఫుట్‌బాల్, టగ్ ఆఫ్ వార్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఎక్కువ పాయింట్ల్ సాధించి అగ్రస్థానంలో నిలిచిన ఉమ్మడి వరంగల్ సర్కిల్‌కు నక్కలగుట్టలోని టీజీఎన్పీడీసీఎల్ భవన్‌లో సీఎండీ ట్రోఫీ అందజేశారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ.. క్రీడలకు ఎన్పీడీసీఎల్ ఎల్లప్పుడు పెద్దపీట వేస్తుందన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు వెంకటరమణ, కన్వీనర్ విజేందర్‌రెడ్డి, ట్రెజరర్ సంతోష్, ఇన్‌చార్జి డైరెక్టర్ మధుసూదన్, సూపరింటెండింగ్ ఇంజినీర్లు మధుసూదన్, నరేశ్‌కుమార్, వేణుమాధవ్, స్పోర్ట్స్ కౌన్సిల్ మెంబర్స్ యాకూబ్ పాషా, సునీల్‌కుమార్, ప్రేమ్‌కుమార్, హనుమకొండ ఎస్ఏవో నవీన్ పాల్గొన్నారు.

పెద్దమ్మగడ్డ ఆరోగ్యకేంద్రంలో మందుల కొరత

ఫార్మాసిస్టూ అందుబాటులోని లేని వైనం..

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 5 : కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రభుత్వ ఆస్పత్రులకు శాపంగా మారుతోంది. బీఆర్ఎస్ పాలనలో ప్రజల మన్ననలు పొందిన ప్రభుత్వ ఆస్పత్రులు కాంగ్రెస్ పాలనలో ప్రజల ఆగ్రహానికి గురవుతున్నాయి. హనుమకొండ పెద్దమ్మగడ్డ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మందులు కరవయ్యాయి. చిన్నపిల్లలకు జ్వరం, దగ్గు నయం చేసే సిరప్‌లు, మందులు అందుబాటులో లేవు. సుస్తీ చేసిందని దవాఖానకు వస్తే దగ్గరలో ఉన్న ఎంజీఎం హాస్పిటల్‌కు పంపిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సీజనల్ వ్యాధులకు తోడు విషజ్వరాలు విజృంభిస్తున్నా.. తగినన్ని మందులు లేకపోవడంతో కాంగ్రెస్ పాలనతీరుపై ప్రజలు మండిపడుతున్నారు. ఫార్మసిస్ట్ కూడా లేకపోవడంతో ఇతర సిబ్బంది మందులు పంపిణీ చేస్తున్నారు. ఈ విషయంపై ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ రోహిత్‌కుమార్‌ను వివరణ కోరగా, పిల్లలకు సంబంధించిన సిరప్‌లు, మందులు అందుబాటులో లేవన్నారు. ఇక్కడ పనిచేసే ఫార్మాసిస్ట్‌ను గత డీఎంహెచ్‌వో లలితాదేవి జీఎంహెచ్‌కు బదిలీ చేశారని చెప్పారు.

నేడు తాగునీటి సరఫరా బంద్

వరంగల్, నవంబర్ 5 : వరంగల్ చార్‌బౌళి వాటర్ ట్యాంక్‌లో దెబ్బతిన్న 450 ఎంఎం వాల్వ్ మరమ్మతులు కొనసాగుతున్న నేపథ్యంలో బుధవారం వాటర్ ట్యాంక్ పరిధిలోని ప్రాంతాల్లో తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. గిర్మాజీపేట, మండిబజార్, నిజాంపుర, రాధికా టాకీస్ ప్రాంతం, లక్ష్మీపురం, పాత-కొత్త చార్‌బౌళి ప్రాంతాల్లో తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

హనుమకొండ, నవంబర్ 5 : హనుమకొండ టౌన్ పరిధిలో పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కేయూ సబ్ స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కేయూ ఎక్స్‌రోడ్డు, హరిహర అపార్ట్‌మెంట్, శంకర్‌నగర్, భారతీయ విద్యాభవన్, మైనార్టీ కాలేజీ ఏరియా, మధ్యాహ్నం 3 నుంచి సాయత్రం 6గంటల వరకు శంకర్‌నగర్, ఆదర్శనగర్, సమ్మయ్యనగర్, కుడా కాలనీ ఏరియాల్లో, నక్కలగుట్ట సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు స్విమ్మింగ్ పూల్ ఏరియా, మార్కెట్ ఏరియా, నక్కలగుట్ట మెయిన్‌రోడ్డు, రమేశ్ స్కిన్ డాక్టర్ ఏరియా, అంబేద్కర్ సెంటర్ ఏరియాల్లో విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని ఆ ప్రకటనలో కోరారు.

యువత క్రీడల్లో రాణించాలి

హసన్‌పర్తి, నవంబర్ 5 : యువత క్రీడల్లో రాణించాలని కేయూ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ వెంకయ్య సూచించారు. సౌత్‌జోన్ యూనివర్సిటీ జట్టు ఎంపిక కోసం లాన్ టెన్నిస్ పోటీలను ఎర్రగట్టు గుట్ట సమీపంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 50 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కేయూ ఫిజికల్ డైరెక్టర్, కిట్స్ అడ్మినిస్ట్రేటర్ రమేశ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అబ్జర్వర్లు వెంకటేశ్వర్లు, కిషన్, పవన్, డైరెక్టర్లు ప్రభాకర్, కుమార్, శ్రీధర్, వెంకట్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బైరి రవికృష్ణ

కుల గణనలో బీసీలంతా పాల్గొనాలి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 5 : ఈ నెల 6 నుంచి 21 వరకు నిర్వహిస్తున్న సమగ్ర కులగణనలో బీసీలంతా స్వచ్ఛందంగా పాల్గొనాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ పిలుపునిచ్చారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడ